




# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21


Stv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం । 30 మార్చి | 2025 | పేజీలు : 4

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




# అసెంబ్లీ టైగర్



- జన గళాన్ని అసెంబ్లీలో మార్మోగించిన నాయకుడు
- అసెంబ్లీ సాక్షిగా పాలకపక్షానికి చుక్కలు చూపించిన ధీరుడు



తెలంగాణా అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి ప్రజా సమస్యలపై తన గళాన్ని చాలా బలంగా వినిపిస్తోంది. పాలక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతీ అంశంలోనూ నిగ్గదీసి నిలదీస్తోంది. మంత్రులకు ముచ్చెమటలు పట్టించి నోట మాట లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో సీనియర్ నేతలు కేటీయార్, హరీష్ రావులు తమదైన శైలిలో దూసుకుపోతూ ఉంటే.. మరో సీనియర్ నేత కాంగ్రెస్ నేతలకు నిద్రలేకుండా చేస్తున్నారు. మూడు సార్లు కుత్బుల్లా పూర్ నియోజక వర్గం నుండి వరుసగా విజయాలు సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన కే.పి.వివేకానంద గౌడ్ పదునైన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పక్షంపై అస్త్ర శస్త్రాలు సంధిస్తున్నారు. ప్రత్యేకించి ఈ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీని ఎక్కువ సార్లు కంగారు పెట్టిన నేతల్లో వివేకానందదే అగ్రస్థానం. అయితే కాంగ్రెస్ పై నిప్పులు చెరుగుతూ ఆయన వ్యాఖ్యలు చేసినా..ఎక్కడా సభా మర్యాదను ఉల్లంఘించలేదు.

సభాసంప్రదాయాలను పక్కన పెట్టలేదు. అసభ్య పదజాలాన్ని పొరపాటున కూడా వాడలేదు. సంస్కారవంతమైన భాషలోనే.. మర్యాద నిండిన వెటకారంతోనే హుందాగా ఆయన ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్ మంత్రులను నిలదీశారు. వారిని ఉక్కిరి బిక్కిరి చేశారు.



కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనా పంచ్ లు విసిరి సత్తా చాటారు.



ఈ ఫార్ములా రేస్ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం కేటీయార్ పైనా బి.ఆర్.ఎస్. ప్రభుత్వంపైనా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని ఉటంకిస్తూ వివేకానంద సూపర్ పంచ్ వేశారు. కాంగ్రెస్ పాలకులు తెలంగాణా బ్రాండ్ ఇమేజ్ ను బాగా పెంచాలని చూస్తున్నారు. చాలా మంచిది. మిస్ వరల్ పోటీలు కూడా హైదరాబాద్ లో పెట్టాలని చూస్తున్నారు.ఒక 2032లో హైదరాబాద్ లోనే ఒలింపిక్స్ నిర్వహించాలని ఆలోచన చేస్తున్నారు. అంతా అద్భుతంగా ఉంది కానీ నాదొకటే డౌట్ అధ్యక్షా .. ఈ ఫార్ములా రేస్ కు బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 50 కోట్లు ఇచ్చింది. అది ఆ కంపెనీ ఖాతాలో కూడా పడ్డాయి. ఈ ఫార్ములా రేస్ నిర్వహిస్తున్నామనగానే యూరప్, అమెరికా దేశాల్లోని నా మిత్రులు కూడా ఫోన్ చేసి ఇంత అద్భుతం ఎలా సాధ్యం అని ఆశ్చర్యం ఆనందం వ్యక్తం చేశారు. అందులో అవినీతే జరగలేదు. అయినా ఈ ఫార్ములా రేస్ కంపెనీతో ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకో కాని రెన్యువల్ చేయలేదు. 50 కోట్లు ఖర్చుకే వెనుకాడిన కాంగ్రెస్ వేల కోట్లు ఖర్చ య్యే ఒలింపిక్స్ ను ఎలా నిర్వహిస్తుందో నాకైతే అర్థం కావడం లేదని పంచ్ విసరడంతో బి.ఆర్.ఎస్. సభ్యులు కరతాళ ధ్వనులు చేశారు. గూట్లో రాయిని తీలేనోడు ఏట్లో రాయిని తీస్తానన్నాడట అని వివేక్ ముక్తాయించారు.

**తెలుగు ప్రజలకు ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్**

**ఉగాది శుభాకాంక్షలు**






ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చేసిన ప్రసంగంపైనా వివేక్ నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి మూడు గంటల పాటు చేసిన ప్రసంగంలో అడుగడుగునా కేసీయార్ నామస్మరణే చేశారని వివేక్ చురకంటించారు. రేవంత్ ప్రసంగంలో విషం చిమ్మడం తప్ప ఏ మాత్రం పస లేదన్నారు. ఇంత హేయంగా నీచంగా హీనంగా జుగుప్సాకరంగా దిగాజారి దిక్కుమాలిన ప్రసంగం చేసిన ముఖ్యమంత్రులను తానెన్నడూ చూడలేదంటూ పద ప్రయోగాలతో అదరగొట్టారు. కేసీయార్ కుటుంబంపైనే విమర్శలు చేశారని తప్పుబట్టారు. ఒక వేళ అనుకోనిది జరిగితే బి.ఆర్.ఎస్.లోని ఉన్నత పదవి తనకైతే రాదు కదా అని రేవంత్ అన్నారని.. ప్రస్తావిస్తూ ఎవరికైనా ఎప్పుడైనా ఎక్కడైనా అనుకోనిది జరగచ్చు సిఎం గారూ అంటూ తగిన సమాధానం ఇచ్చారు. కేసీయారే లేకపోతే అసలు మీకు ముఖ్యమంత్రి పదవి ఎక్కడి నుంచి వచ్చేది రేవంత్ గారూ అని



నిలదీశారు.ఇక రేవంత్ రెడ్డి సొంత ఆలోచనతో ప్రారంభించిన హైడ్రాపైనా వివేకానంద సెటైర్లు వేశారు. ఎడా పెడా మీకు నచ్చని వారి ఇళ్లనుకూల్చివేయడం ద్వారా ఏం చెప్పదలచుకున్నారు? అని ప్రశ్నించారు. హైడ్రా కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. రేవంత్ వైఖరితో తెలంగాణా లో రియల్ ఎస్టేట్ రంగం దాంతో పాటు రాష్ట్ర ప్రగతి దెబ్బతిందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని నాశనం చేశారన్నారు.అసెంబ్లీలోనే కాదు అసెంబ్లీ బయటా వివేకానంద ఫైర్ బ్రాండే. ప్రభుత్వం ఎక్కడ తప్పుచేసినా ఆయన ఊరుకోనే కోరు.సినీ నటుడు అల్లుఅర్జున్ ను అరెస్ట్ చేసిన ఘటనపైనా వివేకానంద నిప్పులు చెరిగారు. ఓ కార్యక్రమంలో అల్లు అర్జున్ తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయి తడబడ్డారు.తన పేరు పలకలేదనే అల్లుఅర్జున్ పై కక్షగట్టి అరెస్ట్ చేయించారని వివేకా మండిపడ్డారు. ఇది శాడిజమే అన్నారు.

హైడ్రా కూల్చివేతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరునికి ముందస్తు నోటీసులు ఇచ్చి అప్రమత్తం చేసిన అధికారులు సామాన్యులకు మాత్రం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రికి రాత్రే రాక్షసంగా కూల్చివేసిన వైనాన్ని వివేకానంద కడిగి పారేశారు. ఇదేనా మీ పాలన అని నిలదీశారు.అసలు గాంధీని విస్మరించి నకిలీ గాంధీలు దేశాన్నేలుతున్నారంటూ మరో సందర్భంలో చురకంటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తయిన సందర్భంగా జనవరి 30న గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు వివేకానంద. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేసేలా కాంగ్రెస్ నేతలకు జ్ఞానోదయం కలిగించాలని గాంధీని కోరారు.















వివేకానంద అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ నాయకుడు కేసీయార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క హైదరాబాద్ లోనే లక్ష ఇళ్లు ప్రకటించారని..అందులో 90 వేల ఇళ్ల నిర్మాణం పూర్తికూడా అయ్యిందని.. వాటిలో 70వేల ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు అందజేశారని గుర్తు చేశారు. వాస్తవం ఇలా ఉంటే కాంగ్రెస్ సభ్యులు అవాస్తవాలు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమన్నారు వివేకానంద.
సుంకిశాల ప్రాజెక్టు 802 శాతంపూర్తి అయితే నీళ్లు వచ్చేవి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుంకిశాల కుప్పకూలింది. మెగా సంస్థ తప్పిదం వల్ల కూలిందన్నారు మరి ఆ కంపెనీపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మెగా కంపెనీపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫాక్స్ సాగర్ నుండి రాం రెడ్డి నగర్ వరకు 100 ఫీట్ల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నా కనీసం 40 ఫీట్ల లింక్ రోడ్డు నిర్మించాలని చెప్పినా అధికారులు పట్టించుకోవట్లేదని వివేకానంద అసెంబ్లీ సాక్షిగా పాలక పక్షాన్ని విమర్శించారు. ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని వెయ్యికోట్లతో ప్రారంభించి


**హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ టూ కి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో వివేకానంద ఓ పోస్ట్ పెట్టారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్ నగరానికి ఉత్తరాంధ్రను కలుపుతూ మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరించాలని బి.ఆర్.ఎస్. నెలల తరబడి చేసిన పోరాటాల ఫలితంగానే రేవంత్ ప్రభుత్వం గత్యంతరం లేకి దిగి వచ్చి ప్రాజెక్టుకు సై అందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ ప్రాజెక్టు విషయంలో కాలయాపన చేయకుండా వీలైనంత తొందరగా డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు.**







బీసీల రిజర్వేషన్ల విషయంలో బి.ఆర్.ఎస్. పై కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెట్టడాన్ని వివేకా తప్పు బట్టారు అసెంబ్లీలో దీనిపై ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను 27 శాతం నుండి 37 శాతానికి పెంచుతూ బిల్లును ప్రతిపాదించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీలపై కాంగ్రెస్ కు ప్రేమ ఉన్నట్లు నటిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత మాజీ కేంద్ర మంత్రి శివశంకర్ ఓ సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే బీసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని చేసిన వ్యాఖ్యను ప్రస్తావించిన వివేకానంద బీసీల సంక్షేమం గురించి బి.ఆర్.ఎస్. కు చెప్పే స్థితిలో కాంగ్రెస్ లేదన్నారు.1962 లో నీలం సంజీవ రెడ్డి నుండి బీసీలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు తప్ప వారిని ఉద్ధరించింది లేదని శివశంకర్ మండిపడ్డారని వివేకా వివరించారు. బీసీలకు ఆచరణ సాధ్యం కాని విధంగా రిజర్వేషన్లకు బిల్లులురూపొందించి ఓట్లు దండుకుంటారని..ఆ తర్వాత ఈ బిల్లులు న్యాయపరంగా చెల్లవు కాబట్టి వాటిని అమలు చేసే దిక్కు దివాణం ఉండదని శివశంకరే చేసిన వ్యాఖ్య..కాంగ్రెస్ నిజాయితీకి అద్దం పడుతోందని వివేకా అన్నారు. తాము రాజకీయాలు చేయడానికి అసెంబ్లీకి రావడం లేదని ఓ సందర్భంలో వివేకా వివరణ ఇచ్చారు. ప్రజల తరపున గళం విప్పడానికే వచ్చామని అన్నారు. తెలంగాణాకు మంచి జరుగుతుందంటే దేనికైనా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని తమ నాయకుడు కేసీయార్ చెప్పారన్నారు వివేకా. తమది నిర్మాణాత్మక ప్రతిపక్షమని స్పష్టం చేశారు.
కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో పట్టించుకోని మ్యాన్ హోల్స్ పూడిక తీతపై దృష్టి సారించామని ఉప ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడంపై వివేకా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మ్యాన్ హోల్స్ లో పూడికతీత అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. బి.ఆర్.ఎస్. హయాంలో తాము పూడిక తీత చేపట్టకపోతే నగరం ఉంటుందా? అని నిలదీశారు. ఉప ముఖ్యమంత్రి ఇలాంటి ప్రకటన చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. ముందు ముందు మేమే రోడ్లు ఊడుస్తున్నాం..మేమే నీళ్లు ఇస్తున్నాం అని కూడా చెబుతారేమో అని సెటైర్లు వేశారు.
డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని బి.ఆర్.ఎస్. పదేళ్ల పాటు మోసం చేసిందని కాంగ్రెస్ నేతలు సభలో ప్రజలను తప్పుదోవ పట్టించారని






పనులు ఆగిపోతే ప్రజలకు నష్టం కాదా అని నిలదీశారు. దీనిపై సమీక్ష జరపాలని విజ్ఞప్తి చేశారు.
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 40 శాతం వీధిదీపాలు వెలగడం లేదని వివేక్ ప్రభుత్వంపై విమర్శ చేశారు. కరెంట్ బిల్లులు కట్టడం లేదని ఇలా వీధి దీపాలు ఆర్పేసుకుంటూ పోతారా? అని చురకంటించారు.నగర శివార్లలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకోసం భూములు కేటాయించి పౌరులకు అనువైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నో ఎల్.ఆర్.ఎస్, నో బి.ఆర్.ఎస్. అని ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పెద్దలంతా నినాదాలు చేశారన్న వివేక్ ఇపుడు ఎల్.ఆర్.ఎస్. అని అదే కాంగ్రెస్ అంటోంది. అయితే గతంలో చెప్పిన విధంగా ఎల్.ఆర్.ఎస్ కు ఒక్క పైసా తీసుకోకుండా ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. మాది మడమ తిప్పని పాలన అంటారు కదా మడమ తిప్పకుండా ఎల్.ఆర్.ఎస్. ను ఉచితంగా ఇవ్వండని పంచ్ విసిరారు.







ఇవే కాదు  బి.ఆర్.ఎస్. పాలనపైనా..కేసీయార్ పైనా కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలు చేసిన ప్రతీ సందర్భంలోనూ వివేక్ ఏ మాత్రం తగ్గకుండా చెణుకులు విసిరారు. సభలో వివేక్  పనితీరు పట్ల బి.ఆర్.ఎస్. శాసన సభాపక్షం కూడా చాలా హ్యాపీగా ఉంది. పార్టీ అధినేత కేసీయార్ కూడా వివేక్ వైఖరి..చిత్తశుద్ధి హోమ్ వర్క్ పట్ల  సంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. అసెంబ్లీలో ఉన్నా నియోజక వర్గంలో ప్రజలమధ్య ఉన్నా ఎప్పుడూ ప్రజాపక్షమే వహిస్తామంటున్నారు వివేకానంద. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తామని..ప్రజలకు చెడు చేస్తే నిలదీస్తామని స్పష్టం చేశారు. ఒకపక్క ప్రభుత్వ నిర్ణయాల్లో తప్పులు ఎత్తి చూపుతూనే హైదరాబాద్ ప్రగతికోసం..కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి కోసం వివేకానంద గౌడ ఎన్నో సలహాలు సూచనలు ప్రభుత్వానికి ఇస్తున్నారు.






తద్వారా తమది నిర్ణయాత్మక ప్రతిపక్షమని చాటుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీపై దృష్టి సారించడంతో దాన్ని ప్రస్తావిస్తూ అసెంబ్లీలో  మంచి ప్రసంగం చేశారు వివేక్. స్కిల్ యూనివర్శిటీ కోసం మీరు పదే పదే చెబుతున్నారు..బానే ఉంది. మేం కాదనడం లేదు. కానీ దాని మాయలో పడి మన ఐటీఐలు కానీ, ఇంజనీరింగ్ ,ఒకేషనల్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలను విస్మరించకండి అంటూ సున్నితంగా సూచించారు. నైపుణ్యాలకు సంబంధించి హైదరాబాద్ చాలా నగరాలకన్నా అగ్రగామిగానే ఉందని స్కిల్ రిపోర్ట్ 2024 లో తేల్చి చెప్పిన సంగతిని శాసన సభ దృష్టికి తెచ్చారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు చేసేందుకు హైదరాబాద్ లో 18 నుండి 21 ఏళ్ల మధ్య వయసున్న అర్హులైన యువకులకు కొదవ లేదన్నారు వివేక్ . 85.4 శాతం ప్రతిభావంతులు హైదరాబాద్ లో ఉన్నారని ఆయన వివరించారు. అదే విధంగా న్యూమరికల్ స్కిల్స్ లో 78.67 శాతం క్రిటికల్ థింకింగ్ లో 37.70 శాతం మంది హైదరాబాద్ యూత్ సిద్ధంగా ఉందని నివేదికలో స్పష్టం చేశారని వివేక్ వివరించారు. ప్రపంచంలోనే విదేశీ పెట్టుబడులకు ఉద్యోగావకాశాలకు హైదరాబాద్ నగరం అత్యంత అనువైనదని తేలిందని ఆయన గుర్తు చేశారు. వీటన్నింటినీ కూడా టీ హబ్ ద్వారానే సాధించామని అది కేసీయార్ విజనే అని వివరించారు.



ఇక మేడ్చల్ జిల్లా కుత్బుల్లా పూర్ నియోజక వర్గంలో మెడికల్ కాలేజీ కోసం భూములు కేటాయించి పక్కా భవనం నిర్మించాలని వివేక్ కోరారు. గతంలోనే కేసీయార్ హయాంలో ఇక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేశారని ప్రస్తుతం ప్రైవేటు భవనాల్లో కాలేజీ నడుస్తోందని గుర్తు చేసిన వివేక్ హెచ్.ఎం.డి.ఏ పరిధిలో దానికి 20 ఎకరాల సేకరించడానికి కూడా  ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ప్రభుత్వం జాప్యం చేయకుండా భూమిని సేకరించి ఇస్తే మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసేందుకు వీలవుతుందని అన్నారు.






బాచుపల్లి మియాపూర్ నుండి గండి మైసమ్మ వరకు, బహదూర్ పల్లి నుండి కొంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి గతంలోనే రెండు మూడు




వందల కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించారని వివేక్ అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ఇక్కడ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు లేకపోవడంతో ఆలస్యం అవుతోందన్నారు. రెవిన్యూ, జి.హెచ్.ఎం.సి. అధికారులతో పాటు అటవీ శాఖ అధికారులను పిలిపించి ఇన్నర్ రింగ్ రోడ్డుకు హద్దులు నిర్ణయించాలని చూస్తే అటవీ శాఖ అధికారులు వచ్చినా సంతకాలు చేయకపోవడంతో పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయే పరిస్థితి నెలకొందన్నారు వివేక్. దీనిపై ప్రభుత్వం చొరవ తీసుకుని అటవీ శాఖ అధికారులను పంపి ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని వివేక్ ప్రభుత్వాన్ని కోరారు. దీనికి సంబంధిత శాఖ మంత్రి కొండా సురేఖ బదులిస్తూ త్వరలోనే అటవీ శాఖ లో పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఇలా తమ




నియోజక వర్గానికి కావల్సిన ప్రతీ పనినీ వివేక్ ఎంతో ఓపిగ్గా అసెంబ్లీ దృష్టికి తీసుకు వచ్చి ప్రజల తరపున గళం వినిపి స్తున్నారు కేబీఆర్ పార్కును మించి పౌరులకు పర్యావరణ పరంగా మంచి వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో తమ నాయకుడు కేసీయార్  ఎంతో ముందు చూపుతో గ్రేటర్ చుట్టూరా 108 పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అయితే వాటిలో కొన్నింటికి అటవీ శాఖ అనుమతులు రావల్సి ఉందని పేర్కొన్నారు వివేక్. దీనికి కూడా త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తామని సురేఖ భరోసా ఇచ్చారు.ప్రజాసమస్యలపై ప్రభుత్వం మెడలు వంచడానికి తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని వివేక్ ఎప్పుడూ అంటూ ఉంటా రు. అసెంబ్లీలో అదే చేసి చూపించారని నియోజక వర్గ మేథావులు కూడా మెచ్చుకుంటున్నారు. అసెంబ్లీలో ఆయన గర్జించిన తీరు చూస్తే ఆయన్ను అసెంబ్లీ టైగర్ అని పిలవాల్సిందే అంటున్నారు అనుచరులు.






అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405